## 26న ఎబివిపి పాఠశాల బంద్ పాటించాలి

**ఘట్‌కేసర్, జూన్ 24, ప్రభాతవార్త:** విద్యారంగసమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య ధోరణికి నిరసనగా ఈనెల 26న తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త పాఠశాలల బంద్‌ను జయప్రదం చేయాలని ఎబివిపీ రాష్ట్ర నాయకులు అంకం శ్యామ్‌కిరణ్ పిలుపునిచ్చారు. ఘట్‌కేసర్‌లో శనివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు మన బడి కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేస్తామని, మౌళిక వసతులు కల్పిస్తామని ప్రకటించి విద్యాసంవత్సరం ప్రారంభమైనా పుస్తకాలు, డ్రెస్సులు సరఫరా చేయకపోవడంలో విఫలమయ్యిందనా న్నరు. ప్రైవేటు కార్పొరేట్ దోపిడిని నియంత్రించి పీజు నియంత్రణ చట్టం అమలు చేస్తామని ప్రకటించినా చర్యలు తీసుకోలేదని, ప్రైవేటు స్కూళ్లలో డొనేషన్లు, బుక్స్, స్కూల్ డ్రెస్ పేరుతో అధిక పీజులు వసూలు చేస్తూ బహిరంగ దోపిడికి పాల్పడుతున్నారని దీనిపై ప్రభుత్వం ఏలాంటి చర్యలు తీసుకోలేదని దీనికి నిరసనగా సోమవారం పాఠశాలల బంద్ తనలపెట్టామని యాజమాన్యాలు, టీచర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు సహకరించి బంద్ పాటించి విజయవంతం చేయాలని ఆయన కోరారు. సర్కారు బడుల్లో వెంటనే పుస్తకాలు, డ్రెస్‌లు అందించాలని, ఖాళీగా ఉన్న టీచింగ్, డిఈఓ, ఎంఇఓ పోస్టులను భర్తీ చేయాలని, స్కూళ్లలో నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని డిమాండ్ చేశారు. పీజు నియంత్రణ చట్టం అమలు చేసి, విద్యా హక్కు చట్టం సక్రమంగా అమలు చేయాలని శ్యామ్ కిరణ్ పేర్కొన్నారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## దౌల్తాబాద్‌లో వ్యక్తి దారుణ హత్య

**దౌల్తాబాద్, జూన్ 24ప్రభాతవార్త**

ఓ వ్యక్తి ధారుణ హత్యకు గురైన సంఘటన వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండల కేంద్రంలో చోటు చేసుకుంది. సంఘటనకు సంభందించి పోలీసుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన అర్వకంత సంగే పల్లి శేఖర్(32)ను గురువారం రాత్రి దౌల్తాబాద్ నుంచి కోస్గీ వెళ్ళే రహదారిపై ధారుణ హత్యకు గురైన ట్లు పోలీసులు తెలిపారు. కాగా అక్రమ సంభందమే శేఖర్ హత్యకు దారితీసి ఉంటుదని స్ధానికులు తెలిపారు. ఇదిలావుండగా విషయం తెలుసుకున్న ఎస్సై రమేష్, సీఐ శంకర్‌లు సంఘటనా స్దలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. శేఖర్ హత్యకు పాల్పడినట్లు అనుమానిస్తున్న నిందితుడిని పోలీసులు విచారిస్తున్నట్లు సమాచారం. ఈ సందర్భంగా కేసుకు సంభందించి అన్ని కోణాల్లో పరిశీలిస్తున్నట్లు సీఐ తెలిపారు. కాగా గ్రామంలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పోలీసులు గట్టి బందోబస్తును నిర్వహించారు.

# మహేశ్వరం బిజెపిలో మూడు ముక్కలాట

**-నాలుగవ వ్యక్తి రంగంలోకి దిగుతాడా?**
**-అభ్యర్థుల బలప్రదర్శనలతో పార్టీలో పోటా పోటీగా కార్యక్రమాలు**
**-బిజీ బిజీగా కొనసాగుతున్న నాయకులు**
**-బిజెపి అభ్యర్థి తేలేదెన్నడు తాము ప్రచారం చేసేదెన్నడంటున్న కింది స్థాయి క్యాడర్**



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 24(ప్రభాతవార్త)**

మహేశ్వరం నియోజకవర్గంలోని భారతీయ జనతా పార్టీలో ఎమ్మెల్యే టికేట్ అశిస్తున్న నాయకులు బలప్రదర్శనలకు దిగుతున్నారు. ఈ మధ్య కాలంలో మహేశ్వరం శాసన సభకు పోటి పడుతున్న బిజెపి అభ్యర్థుల సంఖ్య రోజు రోజుకు గణ నీయంగా పెరుగు తుందంటున్నారు. రాష్ట్ర రాజధానికి దగ్గరలో ఉన్న మహేశ్వరం నియోజకర్గంలో బిజెపి పార్టీకి మంచి ఆదరణ ఉందనే అభిప్రాయంతో ఈ స్థానానికి మరింత ప్రత్యేకత సంతరించుకుంది. ఈ ప్రాంతానికి చెందిన సీనియర్ నాయకులు రాష్ట్ర, కేంద్ర స్థాయిలో మంచి ఉన్నత పదవుల్లో కొనసాగుతున్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో కీలక పదవుల్లో రాష్ట్ర అధ్యక్షునికిగా, శాసన సభ్యునిగా, కేంద్ర మంత్రిగా కొనసాగుతున్న గంగపురం కిషన్‌రెడ్డి మహేశ్వరం నియోజక వర్గం కందుకూర్ మండలం తిమ్మపూర్ గ్రామానికి చెందిన వ్యక్తికాగా, రాష్ట్రం రంగారెడ్డి జిల్లాలో పలు పదవుల్లో పనిచేసిన, ప్రస్థుతం రాష్ట్ర బిజెపి ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా కన్వీనర్‌గా పనిచేస్తున్న వి సుదకర్ శర్మలతోపాటు మరికొంతమంది సీనియర్లు మహేశ్వరం ప్రాంతానికి చెందిన వారు కావడంంతో గత 25 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో ఇతర ప్రధాన పార్టీలు తెలుగుదేశం, కాంగ్రేస్ పార్టీలకు దీటుగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటిచేస్థు పార్టీని బలోపేతం చేస్తున్న విషయం అందరికి తెల్సిందే. ఇక్కడ అంచె లంచెలుగా పార్టీ బలోపేతం అవుతున్న తరణంలో మహేశ్వరం నియోజకర్గం నుంచి శాసన సభ టికెట్‌కు అనేక మంది పార్టీ సీనియర్లు అశక్తి కనబరుస్తున్నారు. మహేశ్వరం నియోజకవర్గం టికెట్ కోసం గతంలో పోటాపోటిగా ప్రయత్నం చేసి అందెల శ్రీరాములు టికేటు దక్కించుకున్నారు. అయితే ఆయన గతంలో ఓటమి పాలయ్యారు. ఈ సారి కూడా టికెట్ తనకే కావాలంటు గట్టి ప్రయత్నం చేస్తున్నారు. నియోజకవర్గంలో కూడా రాష్ట్ర బిజెపి చేపడుతున్న కార్యక్రమాల్లో చురుకుగా పాల్గోంటు పార్టీ నాయకులను కార్యకర్తలను ఉత్తేజ పరుస్తున్నారు. గతంలో పోటి చేసిన అనుభవం బిసి సామాజీక వర్గం యాదవ్ కులానికి చెందిన తనకు రెండవ సారి టికెట్ అవకాశం ఇస్తే తనకు ప్రజల నుంచి ఆదరణ లభిస్తుందని ఆయన ప్రచారం చేసుకుంటున్నారు. రాష్ట్రంలో బండిసంజాయ్‌తోపాటు సీనియర్లతో ఎప్పటికప్పుడు కలుస్థు తాను చేస్తున్న కార్యక్రమాలను వివరిస్తు ముందుకు సాగుతునే కేంద్రంలో కీలక నేతలతో కూడా ఆయన అందుబాటులో ఉంటు పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తు రాష్ట్ర కేంద్రస్థాయి నాయకత్వానికి చేరువవుతున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతుంది. మహేశ్వరం నియోజకర్గంలో కూడా పార్టీలో సీనియర్ నాయకుల్లో అత్యదిక శాతం మంది నాయకులను తమ వైపే ఉన్నారనే దోరిణితో తనకు సమయం వచ్చినప్పుడల్లా బల ప్రదర్శనకు దిగుతు కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. కార్యకర్తలను, నాయకులను సమకూరుస్థున్నారు. రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయిలో జరిగిన పార్టీ సదస్సులు సభలకు కూడా పెద్దమొత్తంలో జనసమీకరణలు కూడా చేస్తున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతుంది. ఇక స్థానిక కందుకూర్ మండల నివాసి బొక్క నర్సింహ్మారెడ్డి రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడిగా 7 సంవత్సరాలకు పైగా కొనసాగుతున్నారు. గత 25 సంవత్సరాలుగా బిజెపి పార్టీలో పుల్ టైం నాయకునిగా కొనసాగుతున్నారు. గత శాసనసభ ఎన్నికల్లో నర్సింహ్మారెడ్డి మహేశ్వరం టికెట్ కోసం చివరి క్షణాల వరకు కూడా రాష్ట్ర, కేంద్రంలోని బిజెపి సీనియర్లతో విశ్వప్రత్నాలు చేసిన పలితం లేక పోయింది. ఈ సారైన తనకు ఖచ్చితంగా టికెట్ కేటాయిస్థారనే దీమాలో కొనసాగుతున్నారు. కందుకూర్ మండలంలో బిజెపిని బలోపేతం చేయడంతోపాటు జిల్లాలోని మహేశ్వరం ప్రాంతంలో పార్టీ కోసం 24 గంటలు పనిచేస్తున్నానని ఆయన అధిష్టానం ముందుంచారు. గతంలో కందుకూర్ మండలంలో రెండు సార్లు ఎంపిపి పదవులను కైవాసం చేసుకోవడంలో తాను కీలక భూమిక పోషించానని నర్సింహ్మారెడ్డి తన అనుచరుల వద్ద పేర్కోంటున్నారు. ఇక గతకొన్ని సంత్సరాల క్రితం మాజీ హోంశాఖ మంత్రి కుమారుడు తూళ్ల వీరేందర్‌గౌడ్ టిడిపిని వీడుతూ బిజెపిలోకి రావడంతో నియోజవర్గంలో కొత్త రాజకీయం ప్రారంభమైంది. ఈ టికేట్ ఎట్టిపరిస్థితిలో వీరేందర్‌గౌడ్‌కే దక్కుతుందనే ప్రచారం గట్టిగా కొనసాగుతుంది. రాష్ట్రంలో దేవేందర్‌గౌడ్‌కు బిజెపిలోని కొంత మంది కేంద్రం, రాష్ట్ర స్థాయిలోని నాయకులతో ఉన్న సంబంధాలతో మహేశ్వరం బిజెపి ముఖం చిత్రం పూర్తిగా మారిపోయిందనే అభిప్రాయం కొనసాగుతుంది. దేవేందర్‌గౌడ్ కుమారుడు వీరేందర్‌గౌడ్ కూడా కేంద్రంలోని సీనియర్లతో మహేశ్వరం టికెట్ ఖరారు చేసుకోనే పార్టీలోకి వచ్చారనే ప్రచారం కూడ ఉంది. ఇక ఈ ముగ్గురు మధ్య నువ్వా నేనా అన్నట్లు ఉత్కంట పోరు కోనసాగుతుండగా, మరో ప్రచారం కూడా జోరందుకుంది. చేవేళ్ల పార్లమెంటు నుంచి పోటి చేస్తారని ప్రచారం జరుగుతున్న కొండవిశ్వేశ్వరెడ్డిని మహేశ్వరం నుంచి రంగంలోకి దింపడానికి అధిష్టానం శ్రీకారం చుట్టినట్లు కొత్త ప్రచారం జరుగుతుంది. ఆకుల శ్రీవాణి కూడా ఈ మధ్య కాలంలో టికెట్ తనకే కావాలంటు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ఏది ఏమైనప్పటికి మహేశ్వరం టికేట్ కోసం ఆశావాహులు రోజు రోజుకు పెరుగుతున్నారు. పాత వారు మాత్రం నియోజకరవ్గంలోని అన్ని మండలాల్లో తమకంటు ఒక గృపులగా ఏర్పాటుచేసుకొని పార్టీ కార్యక్రమాల్లో తమ భర్తుడేలను అంగరంగ వైభవంగా భారీ మొత్తంలో ఖర్చు చేస్తు కార్యక్రమాలు చేసుకుంటున్నారు. కొంత మంది ఎమ్మెల్యే అభ్యర్థులు ఇప్పటికే పార్టీలో నాయకులకు తైలాలు అందజేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది.

## రైతే రాజు...రైతే శాస్త్రవేత్త

**-వ్యవసాయరంగంలో ప్రపంచ చూపూ భారతదేశం వైపు**

**-వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**




కణ్ణ శాంతి వనంలో జరిగిన సమున్నత లైట్ హౌజ్ సమావేశంలో మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**నందిగామ జూన్24, ప్రభాతవార్త :**

వ్యవసాయ రంగంలో భారతదేశం విప్లవాత్మక మార్పులతో పరిడవిల్లుతుందని మనరైతే రాజు శాస్త్రవేత్త అని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నీరంజన్ రెడ్డి అన్నారు. నందిగామ మండలం కణ్ణశాంతి వనంలో రెండు రోజుల పాటు జరిగిన సమున్నతి లైట్ హౌజ్ ఎస్‌పిఓ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.. ఈ సమావేశంలో భారతదేశ వ్యాప్తంగా 83 ఎఫ్‌పిఓలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రైతులు మరియు దేశం యొక్క సమగ్ర అభివృద్ధికి భారతదేశానికి సమగ్ర వ్యవసాయ విధానం అవసరమన్నారు. అంతే కాకుండా రైతులకు సరైన మద్దతతో చేస్తే దేశాన్ని మెరుగైన ఉపాధి, తక్కువ పేదిరికం మొత్తం ప్రపంచ వృద్ధిలోకి నడిపించే అవకాశం ఉందన్నారు. దేశవ్యాప్తంగా వచ్చిన 183 లైట్‌హౌస్ ఎఫ్‌పిఓలు హాజరైయ్యారు. ఈ సమావేశంలో వ్యవసాయ రంగానికి చెందిన అధికారులు, శాస్త్రవేత్తలు అడిగిన సమస్యలను నివృత్తి చేశారు.

## ఆవుల అక్రమ రవాణా, గోవధ నిషేధం

**-చెక్‌పోస్టు డీసీపీ సందర్శన**



ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కేపాల్ వద్ద చెక్‌పోస్టు తనిఖీ చేస్తున్న మల్కాజ్‌గిరి డీసీపీ జానకీ

**ఘట్‌కేసర్, జూన్ 24, ప్రభాతవార్త:**

ఆవులను అక్రమ రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని మల్కాజ్‌గిరి డీసీపీ జానకీ స్పష్టం చేశారు. ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కేపాల్ వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును శనివారం ఆమె సందర్శించారు. రాచకొండ పోలీస్ కమీషనర్ డిఎస్. చౌహాన్ ఆదేశాల మేరకు బక్రీద్ పండుగను దృష్టిలో పెట్టుకొని ఇక్కడ పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తున్నారు. ఈసందర్భంగా చెక్‌పోస్టును డీసీపీ సందర్శించి అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆవులను అక్రమంగా రవాణా చేయడం, గోవధ, బలి చేయడం చట్టరీత్యా నేరమని అలాంటి పనులకు పాల్పడేవారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఆవుల రావాణా, గోవధకు సంబంధించిన సమాచారం తెలిస్తే ప్రజలు పోలీసులకు తెలియజేయాలని ఆమె పేర్కొన్నారు. బక్రీద్ పండుగ సజావుగా జరిగేలా తగిన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఘట్‌కేసర్ ఇన్స్పెక్టర్ ఎం. మహేందర్‌రెడ్డి, ఎస్‌ఐలు అశోక్, రామునాయక్, సిబ్బంది ఉన్నారు.

## విద్యార్థులకు నాణ్యతమైన భోజనం అందించాలి

**-కళాశాలలో ఏవరైనా ర్యాగింగ్ చేస్తే చర్యలు తప్పవు**
**-చేవెళ్ల జూనియర్ సివిల్ మెజిస్ట్రేట్ పిబి కిరణ్‌కుమార్**



చేవెళ్ల మోడల్ పాఠశాలను పరిశిలిస్తున్న చేవెళ్ల జూనియర్ సివిల్ మెజిస్ట్రేట్ పిబి కిరణ్‌కుమార్



చేవెళ్ల ప్రభుత్వ కళాశాల పరిసరాలను పరిశిలిస్తున్న చేవెళ్ల జూనియర్ సివిల్ మెజిస్ట్రేట్ పిబి కిరణ్‌కుమార్

**చేవెళ్ల, జూన్ 24, ప్రభాతవార్త**

విద్యార్థులకు నాణ్యతమైన భోజనంను అందించాలని చేవెళ్ల జూనియర్ సివిల్ మెజిస్ట్రేట్ పిబి కిరణ్‌కుమార్ సంబందిత అధికారులను అదేశించారు. శనివారం చేవెళ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, మెడల్ స్కూల్‌ను సందర్శించారు. కళాశాలలోని, మోడల్ పాఠశాలలోని త్రాగు నీరు, మరుగుదోడ్లు, భోజనం వసతి, స్టోర్ రూంలను అకస్మీకంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చేవెళ్ల జూనియర్ సివిల్ మెజిస్ట్రేట్ పిబి కిరణ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు నాణ్యతమైన భోజనం అందించాలన్నారు. పాఠశాల , కళాశాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. విద్యార్థులకు సౌకర్యార్థం మరుగుదోడ్లను ఎప్పటి కప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పరిశుభ్రమైన మంచినీరును విద్యార్థులకు అందుబాటులో ఉంచాలన్నారు. స్టోర్ రూంలలో కుళ్లిపోయిన వంట సామానులను ఉంచకూడదన్నారు. నిరుపేద విద్యార్థులు విద్యనభ్యసించేందుకు పాఠశాలకు, కళాశాలకు వస్తుంటారిన, వారికి అన్ని వసతులను కల్పించాల్సిన భాద్యత ఆయా అధికారులేనన్నారు. విద్యార్థులు విద్యనభ్యసించాలని సూచించారు. పాఠశాలలో, కళాశాలలో ఎమైన సమస్యలు ఉన్నాయా అంటూ విద్యార్థులను అడిగితెలుసుకున్నారు. కళాశాలలో విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడకూడని, ఎవరైన విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడిదే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు విద్యనభ్యసించేందుకు మాత్రమే దృష్టిని సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల కోర్టు సూపరిండెంట్ బి. క్రిష్ణావేణి, సిబ్బంది నర్సింహ, అనిల్‌కుమార్, శ్రీదర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగా సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**-ఎబివిపి రాష్ట్ర వర్కంగ్ కమిటీ సభ్యులు కందాడి శ్రీరాం**



కళాశాల వద్ద ఆందోళన చేస్తున్న ఎబివిపి నాయకులు

**ఇబ్రహీంపట్నం, జూన్ 24, ప్రభాతవార్త:**

జిల్లాలో నెలకొన్న విద్యారంగ సమస్యలు వెంటనే పరిశ్కరించాలని ఎబివిపి రాష్ట్ర వర్కంగ్ కమిటీ సభ్యులు కందాడి శ్రీరాం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సమస్యలను పరిశ్కరించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యలయం ఎదుట ఎబివిపి ఆధ్వర్యంలో దర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మన ఊరు మన బడి కార్యక్రమంలో పెండింగ్‌లో ఉన్న పాఠశాలల్లోని పనులను వెంటనే పూర్తిచేయాలని అన్నారు. అదేవిదంగా అదిక ఫీజులు వసులు చేస్తుస్తూ, విద్యను వ్యాపారంగా మలుచుకున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకొవాలని డిమాండ్ చేశారు. పాఠశాలలో భోధన, భోధనేతర ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని, అదేవిదంగా సాంఘిక సంక్షేమ గురుకుల హాస్టళ్ళల్లో మౌళిక వసతులు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎబివిపి ఇబ్రహీంపట్నం కన్వీనర్ సాయిచరణ్, శంషాబాద్ కన్వీనర్ మహేష్, ప్రదీప్, మణికంఠ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కృష్ణ తదితరులున్నారు.

## రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించి పూర్తి చేయాలి

**ఘట్‌కేసర్, జూన్ 24, ప్రభాతవార్త:** రోడ్డు నిర్మాణ పనుల్లో అధికారులు, కాంట్రాక్టర్ నాణ్యత, ప్రమాణాలు పాటించి పూర్తి చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని యాదవ్ స్పష్టం చేశారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 9వ వార్డు పరిధిలో శనివారం బీటీ రోడ్డు పనులను ఆమె వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డితో కలిసి ప్రారంభించారు. రూ. 12 లక్షల నిధులతో మేడపాటినగర్‌కు చేపట్టిన బీటీ రోడ్డు పనులను వారు ప్రారంభించి మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో అవసరమైన చోట్ల బీటీ రోడ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. రోడ్డు పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు తీసుకుంటామని కాంట్రాక్టర్‌కు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు బండారి అంజనేయులుగౌడ్, బేతాల నర్సింగ్‌రావు, కోఆప్షన్‌సభ్యులు ఎస్‌కె. శౌకత్‌మియా, వర్క్‌ఇన్‌స్పెక్టర్ సన్నీ, బిల్‌కలెక్టర్ మల్లేశ్, నాయకులు సిరాజిద్దున్, వీరేశ్, నజీర్, విజయ్‌గౌడ్, సుబ్బారావు, సత్యనారాయణ, కోటేశ్వరరావు, సరిత, ప్రణయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్‌లో బీటీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ పావనియాదవ్, వైస్‌చైర్మన్ మాధవరెడ్డి, కౌన్సిలర్లు

## తాండూరు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డికి తప్పిన పెను ప్రమాదం

**-డ్రైవర్ చాకచక్యంతో ఎమ్మెల్యే సురక్షితంగా బయటపడిన వైనం**

**తాండూరు, జూన్ 24, ప్రభాతవార్త:**

వికారాబాద్ జిల్లా తాండూరు ఎమ్మెల్యే ప్రయణిస్తున్న కారు చెట్టుకు ఢీ కొని ప్రమాదానికి గురైంది. శనివారం ఉదయం హైద్రాబాద్ నుంచి కర్ణాటక రాష్ట్రంలోని శృంగేరి పీఠాన్ని సందర్శించాలని ఎమ్మెల్యే బయలు దేరారు. ఈ క్రమంలో మంగళూర్ వద్ద ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి రొడ్డు పక్కనే ఉన్న చెట్టును ఢీ కొట్టింది. డ్రైవర్ చాకచక్యంతో వ్యవహరించడంతో ఎమ్మెల్యేకు పెను ప్రమాదం తప్పింది, అంతేగాకుండా ఎమ్మెల్యే ప్రయాణిస్తున్న వాహనం బుల్లెట్ ప్రూఫ్ కావడంతో ఆయన సురక్షితంగా బయటపడ్డారు. కర్ణాటక ప్రభుత్వం ఎమ్మెల్యేకు ఇతర వాహనం ఏర్పాటు చేయడంతో ఆయన యథావిధిగా కార్యక్రమాలను కొనసాగించారు. శృంగేరి పీఠం దర్శించుకొని ఉడిపికి వెళుతుండగా ఎమ్మెల్యే వాహనం ప్రమాదానికి గురైనట్లు సమాచారం. ప్రమాదంలో ఎటువంటి గాయాలు కాలేదని, భగవంతుని ఆశీస్సులు, అందరి ప్రేమానురాగాల వల్ల క్షేమంగా ఉన్నానని, ఎవరు కూడా ఆందోళన చెందనవసరంలేదని ఎమ్మెల్యే సోషల్ మీడియా ద్వారా తెలియజేసారు.



ప్రమాదానికి గురైన ఎమ్మెల్యే వాహనం

## పార్కు స్థలాన్ని కబ్జా చేస్తే సహించొద్దు

**- టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్**
**- కొండన్నగూడ గ్రామ పార్కును సందర్శించిన కాంగ్రెస్ నాయకులు**



గ్రామస్థులతో మాట్లాడుతున్న వీర్లపల్లి శంకర్, నాయకులు

**షాద్‌నగర్, జూన్ 24, (ప్రభాతవార్త) :**

గ్రామంలో పార్కు స్థలాన్ని కబ్జా చేస్తే సహించొద్దని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. ఫరూఖ్‌నగర్ మండలం కొండన్నగూడ గ్రామంలో గత వారం రోజులుగా గ్రామస్థులకు ఇతర వ్యక్తులకు గ్రామంలో ఉన్న పార్కు విషయమై గొడవలు జరుగుతున్నాయి. ఈ విషయం తెలుసుకున్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ శనివారం గ్రామంలోని పార్కును కాంగ్రెస్ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామానికి ముఖ్యమైన పార్కులను కబ్జా చేయడం సబబు కాదని, గ్రామస్థులంతా ఇలాంటి చర్యలను ప్రతిఘటించాలని ఆయన అన్నారు. పది మందికి ఉపయోగపడే పార్కుల స్థలాలను అన్యాక్రాంతం చేస్తే అధికారులు చూస్తూ ఊరుకోవద్దని వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం గ్రామంలో జరిగిన గొడవల్లో గాయపడిన పలువురు గ్రామస్థులను ఆయన పరామర్శించారు. గ్రామంలో శాంతిభద్రతలను కాపాడాలని ఇలాంటి వివాదాలు లేకుండా సమస్యలను పరిష్కారించాలని ఆయన అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ యాదయ్య యాదవ్, టీపీసీసీ సభ్యుడు బాబర్‌ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్, ఫరూఖ్‌నగర్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సురేష్ గౌడ్, ఎస్సీ సెల్ నాగి సాయిలు, కృష్ణ, యాదయ్య, దర్శన్, మహిపాల్‌రెడ్డి, లింగారెడ్డిగూడ ఆశోక్, శేఖర్, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## టిఎన్‌జిఓస్ అత్యవసర సమావేశంలో పాల్గొన్న జిల్లా టిఎన్‌జిఓస్ అధ్యక్షులు రవిప్రకాశ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జూన్ 24, ప్రభాతవార్త**

టిఎన్‌జిఓస్ అత్యవసర సమావేశంలో మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా టిఎన్‌జిఓస్ అధ్యక్షులు రవిప్రకాశ్ పాల్గొన్నారు. శనివారం మేడ్చల్ జిల్లా నుంచి నగరంలోని జరిగిన రాష్ట్ర కమిటీ అత్యవసర సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్ర కమిటీ సమావేశంలో టిఎన్‌జిఓస్ ఉద్యోగుల సమస్యలపై, టిఎన్‌జిఓస్ నిర్ణయాలు తీసుకోవటంపై చర్చించటం జరిగిందన్నారు. పిఆర్‌సిపై, ఐఆర్, కారుణ్య నియామకం, కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ, ఉద్యోగుల హెల్త్‌కార్డు, ప్రధాన అంశాలపై సమావేశంలో జిల్లా తరపున మాట్లాడటం జరిగిందని జిల్లా అధ్యక్షులు రవిప్రకాశ్ పేర్కొన్నారు. టిఎన్‌జిఓస్ ఆఫీస్‌లో రాష్ట్ర అధ్యక్షులు మామిళ్ల రాజేందర్, ప్రధాన కార్యదర్శి జగదీశ్‌ల ఆధ్వర్యంలో సమావేశం కొనసాగింది. మేడ్చల్ జిల్లా తరపున ఉద్యోగుల సమస్యలను అభిప్రాయాలను సమావేశంలో వివరించటం జరిగిందని జిల్లా అధ్యక్షులు రవిప్రకాశ్ పేర్కొన్నారు.



మేడ్చల్ జిల్లా టిఎన్‌జిఓస్ అధ్యక్షులు రవిప్రకాశ్ రాష్ట్ర టిఎన్‌జిఓస్ అత్యవసర సమావేశంలో పాల్గొని మాట్లాడుతున్న దృశ్యం

## సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

-ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి



సిఎం రిలిఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న ఎంఎల్‌సి


**పెద్దేముల్, జూన్ 24, ప్రభాతవార్త:**
సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని మాజీ మంత్రి, ప్రస్తుత ఎంఎల్‌సి పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం తాండూరు పట్టణంలోని ఎంఎల్‌సి నివాసంలో పెద్దేముల్ మండలం మారెపల్లి గ్రామానికి చెందిన ముత్యాలప్పకు రూ.14 వేల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నెంబర్‌వన్ స్థానంలో ఉందని అన్నారు. పేద ప్రజలకు అండగా బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఎంతో కృషిచేస్తోందని అన్నారు. అభివృద్ధి, సంక్షేమమే సిఎం కేసిఆర్ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు పి.బలవంతురెడ్డి, రైతు సమన్వయ కమిటి అధ్యక్షుడు ఇందూరు ప్రకాష్, సీనియర్ నాయకులు తట్టెపల్లి నారాయన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### తండాలో రేషన్ దుకాణం ఏర్పాటు పట్ల హార్షాతిరేకం

-ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన గిరిజనులు

**నందిగామ జూన్24,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన నందిగామ గ్రామపంచాయతీ పరిధిలోని బండకుంట తండాలో రేషన్ దుకాణం ఏర్పాటు మంజూరు పట్ల పెద్దకుంట తండా మధ్యకుంట తండా,బండకుంట తండాల గిరిజనులు హర్షం వ్యక్తం చేశారు.నందిగామకు 5 కిలో మీటర్ల దూరంఉల ఉన్న తండాల ప్రజలు ప్రతినెలా రేషన్ సరుకుల కోసం బైపాస్ రోడ్డు దాటే క్రమంలో రోడ్డు ప్రమాదాలకు గురైయ్యేవారు.కాలినడకన నందిగామకు వస్తూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే వారు ఇటివలే తండాలో రేషన్ దుకాణం ఏర్పాటు చేయాలని నందిగామ సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి తహసీల్దార్‌కు మొరపెట్టుకున్నారు. ఏన్నో ఎళ్లుగా ఎదురు చూస్తున్న గిరిజనుల కళ నేరవేరిందని తండాలో రేషన్ దుకాణం ఏర్పాటు పట్ల ఎమ్మెల్యే అంజయ్య యాదవ్,జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్‌కు,సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డిలకు గిరిజన ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### టి కాంగ్రెస్ ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రేతో చేవెళ్ల నేతల భేటీ



తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే, ఏఐసిసి సెక్రటరీ, కర్ణాటక మంత్రి మునోవర్ అలీతో భేటీ అయిన టిపిసిసి సభ్యుడు, చేవెళ్ల నియోజకవర్గం నాయకుడు షాబాద్ దర్శన్, టిపిసిసి అధికార ప్రతినిధి గౌరీ సతీష్

**మొయినాబాద్, జూన్ 24 ప్రభాతవార్త:**
టిపిసిసి సభ్యుడు, చేవెళ్ల నియోజకవర్గం నాయకుడు షాబాద్ దర్శన్, టిపిసిసి అధికార ప్రతినిధి గౌరీ సతీష్ శనివారం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే, ఏఐసిసి సెక్రటరీ, కర్ణాటక మంత్రి మునోవర్ అలీతో భేటీ అయ్యారు. చేవెళ్ల నియోజకవర్గంలో ఉన్న రాజకీయ పరిణామాలపై వారు సుధీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మాణిక్‌రావు ఠాక్రే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పలు పథకాలపై చర్చించి ప్రజల్లోకి తీసుకెళ్లాలని వారు సూచించారు. చేవెళ్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పలు సూచనలు చేశారు. ఇందుకు షాబాద్ దర్శన్,గౌరీ సతీష్‌లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని వచ్చే ఎన్నికల్లో గెలిపించేందుకు శాయశక్తులా కృషి చేస్తామని తెలిపారు. ఈ ఇరువురిని పార్టీ అగ్రనేతలు అభినందిస్తూ, పార్టీ కోసం పని చేసిన వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందని తెలిపారు.

### మున్సిపల్ కార్మికులకు ప్రకటించిన వేతనం చెల్లించాలి



మున్సిపల్ కార్మికులకు పెంచిన వేతనం వెంటనే చెల్లించాలని శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్

**శంకర్‌పల్లి, జూన్ 24 ప్రభాతవార్త:**
అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా ముఖ్యమంత్రి కెసిఆర్ మున్సిపల్ కార్మికులకు ప్రకటించిన పెంచిన వేతనం వెంటనే చెల్లించాలని సిఐటియు రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్‌ను కోరారు. ఈ మేరకు ఆయన శనివారం కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. పారిశుద్ధ్య కార్మికులకు వెయ్యి రూపాయలు పెంచుతూ జారీ చేసిన ఉత్తర్వుల మేరకు శంకర్‌పల్లి మున్సిపాలిటీలో అధికారులు పెంచిన జీతాన్ని అందించాలని కోరారు. జాప్యం చేస్తున్నారని అన్నారు. జూన్ నెలలో పెంచిన జీతాన్ని కలిపి ఇవ్వాలని లేకుంటే ఆందోళన చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ శంకర్‌పల్లి అధ్యక్షుడు బిసోల్ల రమేష్, కోశాధికారి రాములు, ఉపాధ్యక్షుడు డప్పు కృష్ణ, రాజేందర్, శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ

**శంకర్‌పల్లి, జూన్ 24 ప్రభాతవార్త:** వాల్మీకి ఫౌండేషన్ 15వ వార్షికోత్సవం సందర్భంగా శంకర్‌పల్లి తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థినులకు, జడ్‌పి బాలికల పాఠశాల కెజివిబిలో చదువుతున్న విద్యార్థినులకు శానిటరీ ప్యాడ్స్‌ను శనివారం పంపిణీ చేశారు. అలాగే జడ్‌పిహెచ్ఎస్ బాలురకు వెయ్యి స్కూల్ బ్యాగ్గులు, 20 సైకిళ్లు, స్పోర్ట్స్ కిట్లను కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ మంజుల అనగాని, ఇంటర్నేషనల్ బ్యాడ్మింటిన్ ఆటగాడు ఖదర్ వల్లి కృష్ణ ప్రియ, తిమ్మయ్యగారి వాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతో పాటు ఆరోగ్యం, పరిశుభ్రత పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. వాల్మీకి ఫౌండేషన్ చైర్మన్ సూర్యగణేష్ వాల్మీకి, జనరల్ సెక్రటరీ హరికిషన్ వాల్మీకి మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుంచి సమాజ సేవలో తమ ఫౌండేషన్ పని చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్‌కుమార్, స్థానిక కౌన్సిలర్ శ్వేత పాండురంగారెడ్డి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య, అంజయ్య, రత్న ప్రభ, జ్యోతి, మధురణి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



విద్యార్థులకు సైకిళ్లు, స్కూలు బ్యాగ్గులు, స్పోర్ట్స్ కిట్లు పంపిణీ

# బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

- షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ - కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరికలు

**షాద్‌నగర్, జూన్ 24, (ప్రభాతవార్త) :**
తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని, ముఖ్యమంత్రి కేసీఆర్ అందిస్తున్న సంక్షేమ పథకాలకు చూసి ఇతర పార్టీల నాయకులు పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. శనివారం షాద్‌నగర్ నియోజకవర్గం కేశంపేట మండల పరిధిలోని చౌలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ సమాక్షంలో ఆయన స్వగృహం నందు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ పార్టీలో చేరుతున్న కాంగ్రెస్ కార్యకర్తలకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేయడంలో బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడు ముందుంటుందని, ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాలకు సమాన న్యాయం చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా పార్టీలో పాత కొత్త అనే తేడాలు లేవని పార్టీ అభివృద్ధికోసం కృషి చేసే ప్రతి నాయకుడికి, కార్యకర్తకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ఆయన అన్నారు. అందరు కలిసి కట్టుగా పార్టీని ముందుకు తీసుకెళ్లాలని నూతనంగా చేరుతున్న కార్యకర్తలకు సూచించారు. పార్టీలో చేరిన వారిలో బొల్లం పుల్లయ్య, బొల్లం మహేష్, చిలకల హరికిషన్, రమేష్, పడకంటి చిన్నయ్య, చాకలి నర్సింహ్మా, శివకుమార్, రమేష్, కుమ్మరి నరేష్, బైండ్ల సురేష్, అనపూసల జంగయ్య, గోవర్ధన్, పెద్ద రామయ్య, నాగరాజు, రాకేష్, నరేష్ తదితరులు ఉన్నారు.



పార్టీలో చేరిన నాయకులతో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

## మాయ మాటల మల్లారెడ్డి మనకు అవసరమా : సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి



కాంగ్రెస్ చేపట్టిన నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న హరివర్ధనరెడ్డి, వజ్రేష్ యాదవ్ తదితరులు

**బోడుప్పల్, జూన్ 24 (ప్రభాతవార్త) :**
మాయ మాటలతో మభ్యపెట్టే మంత్రి మల్లారెడ్డి మన నియోజకవర్గానికి అవసరం లేదని టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షుడు తోటకూరి వజ్రేష్‌యాదవ్‌లు అన్నారు. బోడుప్పల్, పీర్జాదిగూడ జంట కార్పోరేషన్లలో ఎస్ఎన్‌డిపి పనుల ఆలస్యంపై స్థానిక కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నర్సింహ్మారెడ్డి, తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమానికి వారు ముఖ్య అతిదిలుగా హాజరై మాట్లాడారు. రెండు సంవత్సరాల క్రితం రూ.110 కోట్ల వ్యయంతో బోడుప్పల్, పీర్జాదిగూడ కార్పోరేషన్లలో నాలా అభివృద్ది పనులకు శంకుస్థాపన చేశారు. రెండు సంవత్సరాలు గడిచినా 30 శాతం పనులు కూడా పూర్తి కాలేదని అన్నారు. పనులను పర్యవేక్షణ చేయకుండా మంత్రి ఎక్కడ నిద్రపోతున్నారని ప్రశ్నించారు. వర్షాకాలం వస్తుందంటే లోతట్టు ప్రాంతాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని అన్నారు. డ్రైనేజీ నీరు రోడ్లపై పారుతూ దుర్గంధం వెదజల్లుతున్నా పట్టించుకోవడంలేదని విమర్శించారు. ప్రజల బాధలను పట్టించుకోని మంత్రి మల్లారెడ్డి మేడ్చల్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా అవసరం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎ,బి బ్లాక్ అధ్యక్షులు పోచయ్య, వేముల మహేష్‌గౌడ్, బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్‌గౌడ్, పీర్జాదిగూడ ప్రధాన కార్యదర్శి పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీలత, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్త సుశాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శామీర్‌పేట,ఎంసిపల్లి మండలాల్లో క్రికెట్ పోటీలు ప్రారంభం



.మూడుచింతలపల్లి మండలంలోని వారి క్రికెట్ పోటీలను ప్రారంభించి ఎంసిపల్లి మండల టీమ్ వారు తొలిపోటీలో విజేతగ నిలవటంతో అభినందంచిన మేడ్చల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇన్‌చార్జి సిహెచ్ మహేందర్‌రెడ్డి,పాల్గొన్న మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వి.సుదర్శన్, ఎంసిపల్లి సర్పంచు జామ్ రవి, తదితరులు



శామీర్‌పేట మండలం మజీద్‌పూర్,బాబగూడ టీమ్‌ల వారికి క్రికెట్ పోటీలను ప్రారంభించిన మేడ్చల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇన్‌చార్జి మహేందర్‌రెడ్డి పాల్గొన్న శామీర్‌పేట మండల జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, తదితరులు

**శామీర్‌పేట, జూన్ 24, ప్రభాతవార్త**
శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాలకు యాడారం గ్రామ సమీపంలోని స్టేడియంలో వేరువేరుగా రెండు మండలాల గ్రామాల వారీగ క్రికెట్ పోటీలను మేడ్చల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇన్‌చార్జి సిహెచ్ మహేందర్‌రెడ్డి ప్రారంభించారు. శనివారం శామీర్‌పేట మండలంలోని యాడారం గ్రామ సమీపంలో ఉన్న స్టేడియంలో మల్లారెడ్డి క్రికెట్ టోర్నమెంట్ 2023కు సంబంధించి రెండు గ్రౌండ్‌లలో రెండు మండలాలో క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. యాడారంలో ఉన్న ఈ స్టేడియంలోని శామీర్‌పేట మండలంలోని 10 గ్రామాల టీమ్‌లకు ఓ గ్రౌండ్‌లో, మరో గ్రౌండ్‌లో మూడుచింతలపల్లి మండలంలోని 13 గ్రామాల టీమ్‌లకు క్రికెట్ పోటీలు ఒకే చోట నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆదివారం సాయంత్రం వరకు క్రికెట్ పోటీలు పూర్తి జరిగి విజేతలకు కప్‌లను, నగదు బహుమతులను రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి విచ్చేసి అందజేస్తారని ఆయన వివరించారు. ఈ క్రికెట్ పోటీల ప్రారంభోత్సవంలో శామీర్‌పేట మండల జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, శామీర్‌పేట మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వి.సుదర్శన్,ప్రధాన కార్యదర్శి పి.సతీష్‌రెడ్డి, మూడుచింతలపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు జి.మల్లేశ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి టి.అనిల్‌రెడ్డి, ఆ రెండు మండలాల వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, పలువురు బిఆర్ఎస్ నాయకులు, ఆయా గ్రామాల నుంచి రెండు గ్రౌండ్‌లలో 23టీమ్‌ల క్రీడాకారులు,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అయితే ఆ రెండు మండలాలకు సంబంధించి ఫైనల్ పోటీలు ఆదివారం మధ్యాహ్నం తరువాత జరిగే అవకాశం ఉంటుందని వారు అన్నారు. ఆ తరువాతనే విజేతలకు కప్‌ల అందజేత కార్యక్రమం జరుగనుంది.

## నేడు శామీర్‌పేటకు మంద కృష్ణమాదిగ రాక

-జిల్లా ఎంఆర్‌పిఎస్,ఎంఎస్‌పి కార్యకర్తల సమావేశానికి ఏర్పాట్లు

**శామీర్‌పేట, జూన్ 24, ప్రభాతవార్త**
మేడ్చల్ జిల్లా ఎంఆర్‌పిఎస్,ఎంఎస్‌పి నాయకుల, అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం శామీర్‌పేటలోని మ్యాక్ పంక్షణ్‌హాల్‌లో ఆదివారం సాయంత్రం 4గంటలకు జరుగుతున్నందున దీనికి ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ విచ్చేస్తున్నట్లు ఎంఆర్‌పిఎస్ జాతీయ కళామండలి అధ్యక్షులు ఎన్.వై.అశోక్, ఎంఎస్‌పి జిల్లా ఇన్‌చార్జి కేశపాగ రాంచందర్‌మాదిగలు పేర్కొన్నారు. శనివారం వారు ఈ సందర్భంగ శామీర్‌పేటలోని మ్యాక్‌పంక్షణ్‌హాల్‌ను వారితో పాటు పలువురు నాయకులు సందర్శించి ఏర్పాట్లపై చర్చించి మాట్లాడారు. ఈ సమావేశానికి అభినవ అంబేద్కర్ ఎంఆర్‌పిఎస్,ఎంఎస్‌పి వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ విచ్చేస్తున్నందున మేడ్చల్ జిల్లాలోని ఎంఆర్‌పిఎస్,ఎంఎస్‌పి నాయకులు, కార్యకర్తలు, అదే విధంగ ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనార్టీ వర్గాల వారు కూడ పాల్గొనాలని వారు కోరారు. జిల్లాలోని నాయకులు,కార్యకర్తలతో పాటు శామీర్‌పేట మండలంలోని గ్రామాల నుంచి అధిక సంఖ్యలో అందరు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఏర్పాట్లపై పరిశీలించి చర్చించిన వారిలో ఎంఆర్‌పిఎస్ జాతీయ కళామండలి అధ్యక్షులు ఎన్.వై.అశోక్, జిల్లా ఇన్‌చార్జి కేశపాగ రాంచందర్‌మాదిగ, మాజీ జిల్లా అధ్యక్షులు బి.స్వామిమాదిగ, మాజీ అధికార ప్రతినిధి బంగరిగల్ల శంకర్‌మాదిగ, ఎంఆర్‌పిఎస్ ఎంసిపల్లి మండల అధ్యక్షులు నల్లకృష్ణ, శేఖర్, పెద్ద స్వామి, చిన్న స్వామి, కుమార్, తదితరులు పాల్గొన్నారు.



శామీర్‌పేటలోని పంక్షణ్‌హాల్‌లో మాట్లాడుతున్న ఎంఆర్‌పిఎస్ నాయకుల దృశ్యం

### షాద్‌నగర్ బైపాస్ రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి

- మృతి చెందిన వ్యక్తుల వద్ద రూ.1లక్ష 92వేల నగదు
- స్వాధీనం చేసుకొని పోలీసులకు అప్పగించిన అంబులెన్స్ సిబ్బంది
- సిబ్బందిని అభినందించిన పలువురు స్థానికులు



పోలీసులకు నగదును అందజేస్తున్న అంబులెన్స్ సిబ్బంది

**షాద్‌నగర్, జూన్ 24, (ప్రభాతవార్త) :**
రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని జాతీయ రహదారి 44లోని షాద్‌నగర్ వై జంక్షన్ వద్ద శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. హైదరాబాద్ నుంచి వస్తున్న బోలెరో వాహనం అదుపు తప్పి డివైడర్ మీదుగా వెళ్లి ఎదురుగా వస్తున్న లారీని బలంగా ఢీకొట్టడంతో అక్కడికక్కడే ఒకరు మృతి చెందగా, ఆసుపత్రికి తరలిస్తున్న సమయంలో మరో ఇద్దరు మృత్యువాత పడ్డారు. ఈ సంఘటన తెలుసుకున్న అంబులెన్స్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని తీవ్ర గాయాలైన క్షతగాత్రులను ఆసుపత్రికి తరలిస్తున్న సమయంలో వారి వద్ద రూ.1లక్ష 92వేల నగదు ఉన్నాట్లు గుర్తించారు. అనంతరం క్షేతగాత్రులు సహితం మృతి చెందడంతో ఆ నగదును వెంటనే అంబులెన్స్ సిబ్బంది ప్రభుత్వాసుపత్రిలో స్థానిక పోలీసులకు అందజేశారు. అంబులెన్స్ సిబ్బంది చేసిన మంచి పనికి పలువురు స్థానికులు, పోలీసులు వారి అభినందించారు.

### తూంకుంట ప్రభుత్వ పాఠశాలల్లో నోట్‌బుక్స్ పంపిణీ

**శామీర్‌పేట, జూన్ 24, ప్రభాతవార్త**
తూంకుంటలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉచితంగ నోట్‌బుక్స్, పెన్సిల్స్, పలకలను శామీర్‌పేట ఉమ్మడి మండల మాజీ ఎంపిపి బి.చంద్రశేఖర్‌యాదవ్ అందజేశారు. శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలో ఉన్న తూంకుంట ప్రాథమిక పాఠశాలలో సుమారు 200మంది విద్యార్థులకు 400నోట్‌బుక్స్‌ను, పెన్సిల్స్,చిన్నపిల్లలకు పలకలను ఆయన పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించటానికి అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. చాలా మంది పేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారని, వారిని ఆదుకోవటానికి ముందుకు రావాలని ఆయన సూచించారు. విద్యార్థులు కష్టపడి చదవాలని, విద్యా ప్రగతికి కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయశ్రీ, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



తూంకుంటలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగ నోట్‌బుక్స్‌ను పంపిణీ చేసిన మాజీ ఎంపిపి బి.చంద్రశేఖర్‌యాదవ్,పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

### తెలంగాణకు హరితహారంతో ఆకుపచ్చని అద్భుతం

- సర్పంచ్ గూడూరు లక్ష్మినరసింహారెడ్డి



మొక్కలు నాటుతున్న సర్పంచ్ గూడూరు లక్ష్మినరసింహారెడ్డి

**కద్లాల్,జూన్ 24 ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో ఆకుపచ్చని విప్లవాన్ని ప్రారంభించిందని వాతావరణంలో సమత్యులతను కాపాడడంలో తెలంగాణ రాష్ట్రం మొక్కలు నాటే యజ్ఞంతో దేశంలోనే ముందు వరుసలో ఉందని కద్లాల్ సర్పంచ్ గూడూరు లక్ష్మినరసింహారెడ్డి (ఎల్ఎన్‌రెడ్డి) అన్నారు. తెలంగాణకు ముందు గ్రామ పంచాయతీలలో నర్సరీలు, పల్లె ప్రకృతి వనాలు, ఎవెన్యూ ప్లాంటేషన్, బండ్ ప్లాంటేషనన లాంటి వినూత్న కార్యక్రమాలు లేవని తెలంగాణ ఏర్పాటు అయిన తర్వాత ప్రతి గ్రామ పంచాయతీకి నర్సరీని ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం పదివేలకు తగ్గకుండా మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తున్నారని దీంతో వాతావరణ సమతుల్యత గతంలో కంటే ఎనిమిది శాతం పెరిగిందని తెలిపారు. కద్లాల్ పట్టణ కేంద్రంలో వరుసగా వర్షాలు కురుస్తుండడంతో తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా స్థానిక నాయకులు, ఈజిఎస్ సిబ్బంది, స్థానిక నాయకులు, ఈజిఎస్ సిబ్బంది, అధికారులతో కలిసి ఒకేరోజు సుమారు 2 వేల మొక్కలు నాటారు. త్వరలోనే ఇంటింటికి ఆరుపండ్ల మొక్కలు అందజేయనున్నట్లు సర్పంచ్ తెలిపారు. మొక్కలు సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని, తద్వారా మానవ మనుగడకు మొక్కలు ఉపయోగపడతాయని తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు నరెందర్‌రెడ్డి, అశోక్, పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్, ఫీల్డ్‌అసిస్టెంట్ వెంకటేష్, ఈజిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

### భక్తి శ్రద్ధలతో జగన్నాథ రథోత్సవ ఉరేగింపు



సంస్కతి టౌన్‌షిప్ కాలనీలో శ్రీ జగన్నాథ రథోత్సవ ఉరేగింపు నిర్వహిస్తున్న భక్తి యోగ క్లబ్ సభ్యులు

**ఘట్‌కేసర్ రూరల్, జూన్ 24, ప్రభాతవార్త:**
పోచారం సంస్కతి టౌన్‌షిప్ కాలనీలో శనివారం రాత్రి భక్తి యోగ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీ జగన్నాథ రథయాత్ర ఉరేగింపు కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. శ్రీ జగన్నాథ రథయాత్ర ఊరేగింపు సందర్భంగా టౌన్‌షిప్ అసోసియేషన్ అధ్యక్షుడు బి. హరిప్రసాద్‌రావు కొబ్బరికాయ కొట్టి పూజలు చేశారు. అనంతరం టౌన్‌షిప్ పురవీథుల గుండా స్వామివారి రథోత్సవ ఉరేగింపు కన్నుల పండుగగా జరిగింది. స్వామి వారి రథోత్సవ ఉరేగింపులో భక్తియోగ క్లబ్ సభ్యులు కోలాహటం, భజనలు, నృత్యాలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అసోసియేషన్ సభ్యులు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారికి పూజలు చేశారు.

### నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**శంకర్‌పల్లి, జూన్ 24 ప్రభాతవార్త:**
ఈ నెల 25వ తేదీ ఆదివారం పలు ఫీడర్ల పరిధిలో చెట్ల కొమ్మలు తొలగింపు కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని శంకర్‌పల్లి విద్యుత్ ఆపరేషన్స్ ఏఏఈ టి.ప్రదీప్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మిర్జాగూడ, జన్వాడ, ఇంద్రారెడ్డినగర్ 1, 2, జన్వాడ ఎజిఎల్, మైఖాన్‌గడ్డ, ఈ ప్రాంతాల్లోని ఫాం హౌస్‌లకు ఉదయం పది గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందుకు వినియోగదారులు సహకరించాలని కోరారు.

### బిసిలకు వెంటనే క్షమాపణలు చెప్పాలి

-బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు మంత్రి శివ కుమార్



ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బిసిలు

**ధారుర్ జూన్24,ప్రభాతవార్త :**
ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి వెంటనే బిసిలకు క్షమాపణ చెప్పాలని మండల బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు మంత్రి శివ కుమార్ అన్నారు.ధారుర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద యూట్యూబ్ ఛానల్ కెమెరామెన్ అజయ్ ముదిరాజ్‌పై అసభ్యకరమైన వ్యాఖ్యలు చేసూనత అతనిపై భౌతిక దాడికి పాల్పడిన ఎమ్మెలీనస పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను మండల ముదిరాజ్ సంఘం నాయకులు దగ్ధం చేశారు.ఈ సందర్భంగా మంత్రి శివ కుమార్ మాట్లాడుతూ...ముదిరాజులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కౌశిక్ రెడ్డిని రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ వెంటనే భర్తరఫ్ చేయాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ధారుర్ ఉప సర్పంచ్ ఎల్.రాజేశ్వర్,అశోక్ ముదిరాజ్,మాజీ సర్పంచ్ తిరుపతయ్య,గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రామ్ నారాయణ ముదిరాజ్,బోయిని అంజయ్య,వెంకటేష్ ముదిరాజ్,శ్రీనివాస్, చంద్రయ్య, భిక్షపతి,నారాయణ,శేఖర్,కృష్ణయ్య,సుధాకర్ ముదిరాజ్,పాల్గొన్నారు.

### మేడిపల్లిలో యువతి అదశ్యం

**బోడుప్పల్, జూన్ 24 (ప్రభాతవార్త) :**
కళాశాలకని బయటికి వెళ్లిన యువతి తిరిగి ఇంటికి రాకపోవడంతో ఆమె కుటుంబ సభ్యులు మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. పోలీస్‌స్టేషన్ పరిధిలోని సాయి అంజనా నిలయంలో నివాసం ఉండే దండెం పురందర్‌రెడ్డి కూతులు పావనిరెడ్డి (18)ఓ ప్రైవేట్ కళాశాలలో బిటెక్ చదువుతోంది. రోజు మాదిరిగానే శుక్రవారం ఉదయం కాలేజీకి వెళ్లింది. సాయంత్రం ఇంటికి తిరిగి రాలేదు. ఆమె స్నేహితుల ద్వారా కాలేజీకి రాలేదనే విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు బంధువులు, స్నేహితుల వద్ద వాకబు చేసినా సమాచారం దొరకలేదు. యువతి తండ్రి పురందర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు మేడిపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ అనిల్ కుమార్ దర్యాప్తు చేస్తున్నారు.

### చికిత్స పొందుతూ గుర్తుతెలియని వ్యక్తి మృతి

**ఘట్‌కేసర్, జూన్ 24, ప్రభాతవార్త:** ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఓ గుర్తుతెలియని వ్యక్తిని మృతిచెందిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ మున్సిపల్ యంనంపేట్ చౌరస్తాలో ఓ వ్యక్తి కింద పడి ఉన్నాడని స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఇన్‌స్పెక్టర్ మహేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు పోలీసులు చౌరస్తాకు చేరుకొని అపస్మారకస్థితిలో పడి ఉన్న దాదాపు 55 నుంచి 60 సంవత్సరాలు కల్గిన గుర్తుతెలియని వ్యకి_ని ఘట్‌కేసర్ సామాజిక ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం వృద్ధుడిని గాంధీ ఆసుపత్రికి తరలించి చేర్పించారు. కాగా చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం 6:30 గంటలకు వృద్ధుడు మృతిచెందాడు. మృతదేహం గాంధీ ఆసుపత్రిలోని మార్చురీ భద్రపరిచామని, ఈవ్యక్తికి సంబంధించి ఎవరికైనా వివరాలు తెలుస్తే ఘట్‌కేసర్ సీఐ మహేందర్‌రెడ్డి 8712662178, ఎస్ఐ అశోక్ 8712580132 నంబర్లకు సమాచారం అందించాలని సూచించారు.